







# వేసవికాలంలో మినరల్ వాటర్‌తో జాగ్రత్త

- లేకపోతే ఆరోగ్యం అనారోగ్యం పాలు
- వేసవికాలంలో మినరల్ వాటర్‌తో జాగ్రత్తలు!
- లేకపోతే ఆరోగ్యం అనారోగ్యం పాలు

కల్హేర్. 6.మార్చిట ప్రజా జ్యోతిః
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన ప్రజలకు వేసి పాలెంలో పలు రకాల బ్యాక్టీరియా ఆమోబిసిస్ వ్యాధిలో బారిన పడకుండా ఉండాలంటే చౌకగా లభించే మినరల్ వాటర్ నాణ్యత పై అవగాహన ఉండాలి వాటి యొక్క శుభ్రతపై ఆరా తీయాలి పలు మండలాలు పద్దుల కొద్దీ వెలుస్తున్న మినరల్ వాటర్ సరఫరా ప్లాంట్ లో ఉన్నాయి వాటి యొక్క నాణ్యత శుభ్రత గురించి పూర్తి అవగాహన ఉండవలెను..బాటిల్స్, క్యాన్లలో పాచి పట్టిందా .. ఈ చిట్కాలతో బ్యాక్టీరియాకు చెక్ పెట్టండి!టి రుచి మారినా లేదా బాటిల్ లోపల వేలితో తాకినప్పుడు జిగటగా అనిపించినా.. అందులో బ్యాక్టీరియా చేరిందని అర్థం. ముఖ్యంగా బాటిల్ మూతలు, రబ్బరు రింగుల సందుల్లో ఫంగస్ పెరిగే అవకాశం ఉంది.ఖరీదైన కెమికల్స్ అవసరం లేకుండా మన వంటింట్లో దొరికే బియ్యం, నిమ్మరసం, బేకింగ్ సోడాతోనే వీటిని ఎలా డీప్ క్లీన్ చేయాలో తెలుసుకుందాం. బేకింగ్ సోడా, వెనిగర్:మొండి వాసనలను పోగొట్టడంలో ఇది దిట్ట. క్యాన్‌లో స్పూన్ల బేకింగ్ సోడా, అర కప్పు వెనిగర్ వేసి, గోరువెచ్చని నీటితో నింపి బాగా షేక్ చేయాలి. 15 నిమిషాల తర్వాత కడిగేస్తే బ్యాక్టీరియా..

7 లో..



# ఉమ్మడి మెదక్ జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలి

- జిల్లాల అభివృద్ధికి సమిష్టి గా కృషి చేయాలి - అధికారులంతా ప్రజలతో మమేకం కావాలి
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలి - 99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలి

రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ కర్మాగారాలు గనులు, భూగర్భ మంత్రి వర్యులు జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

11






మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ) మార్చి 06 :
జిల్లా అభివృద్ధి సమిష్టి గా కృషి చేయాలి. అధికారులంతా ప్రజలతో మమేకం కావాలని జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు.99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పై ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో ఉమ్మడి మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉండేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో కలిసి పనిచేసి నప్పుడే సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉందని సీఎం భావించి ఈ కార్యక్రమంను తీసుకొచ్చారు దీన్ని అమలుచ్చేసే భాధ్యత అధికారులదే అన్నారు. వేసవికాలంలో త్రాగునీరు సమస్యరాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమైన ప్రాంతాలలో బోర్ల రిపేర్లు, ప్రత్యామ్నాయ తాగునీరు సరఫరాకు ప్రతిపదనలు పంపాలన్నారు. అసెంబ్లీలో చర్చించి త్రాగునీరు సమస్య రాకుండా కావలసిన తాత్కాలిక పనుల కోసం అనుమతులు తీసుకుంటాను అన్నారు.

# గ్రామీణ ఉపాధిని దెబ్బతీసే "విబి జీ రామ్ జీ చట్టాన్ని" రద్దు చేయాలి

- ఉపాధి కూలీల జోలికి వస్తే మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు
- రోజుకు రూ.800 కూలి రేటు పెంచాలి, 200 పని దినాలు కల్పించాలి
- ఫోటో క్యాప్చర్ రద్దు చేయాలి -సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

7 లో..



# ఇండ్లు కూల్చిన చోటే నిర్మించాలి వెలుగుమట్ల

# భూదాన్ భూముల్లో 1895 మంది బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ డిమాండ్



**నారాయణఖేడ్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి ) :** ఇండ్లు కూల్చిన చోటే నిర్మించాలని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో 1895 మంది బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ డిమాండ్ చేశారు. నిరుపేదలకు గతంలో అన్ని సదుపాయాలు కల్పించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులు ప్రభుత్వానికి కనిపించడం లేదా. అని ప్రశ్నించాడు. చట్ట బద్ధంగా ప్రొసీడింగ్స్ పొందిన పట్టదారులను ప్రభుత్వం భూమి లాక్కుని రోడ్డున పడేసే దుచ్చర్య గా ఉందని చిలకమర్రి నరసింహ అభివర్ణించరు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల యొక్క 1895 మంది బాధితులను ప్రభుత్వం వెంటనే అదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు ఆల్ ఇండియా బహుజన్ సత్తా అధ్యక్షులు పూలే అంబేద్కర్ మిషన్ నేషనల్ కోఆర్డినేటర్ చిలకమర్రి నరసింహ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం. ప్రజా జ్యోతి పత్రిక విలేకరి దండు రాములుతో ఆన్లైన్లో మాట్లాడుతూ... 1953లో కలవల రాజా రామారావు తండ్రి గోపాల కృష్ణారావు తమ యొక్క పట్టా భూమి అయిన వెలుగుమట్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 147. 148,149, లో గల 62 ఎకరాల ఏడు గుశీటల భూమిని ఆనాటి స్వాతంత్ర సమరయోధుడు మానవతావాది అయిన వినోబా భావేకి దానం చేయడం జరిగిందని తెలిపారు. ఇలా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దాదాపుగా ఆనాటిభూస్వాములు లక్ష ఎకరాల భూమిని వినోభా బావే కి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్లలో 62 ఎకరాల ఏడు గుంటల భూమిని వినోబా బావే కు ఇవ్వడంతో ఆ భూమిలో పేదవాళ్లకు సంబంధించినటువంటి వ్యవసాయానికి అదేవిధంగా ఇండ్ల స్థలాలకు గాని ఇవ్వాలనే ఉద్దేశంతో ఆ పట్టా భూమిపై ప్రభుత్వ పరంగా ఎలాంటి నిబంధనలు లేకుండా భూదాన భూమి అనే పేరుతో స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి భూమిగా చట్టం తీసుకురావడం జరిగిందని వివరించారు. ఈ భూదాన్ భూమిపై స్థానిక ప్రభుత్వాలకు గాని వివిధ ప్రభుత్వ సంస్థల గాని ఎలాంటి హక్కు లేదనే విధంగా భారతదేశ న్యాయ వ్యవస్థ తీర్పుకూడా ఇచ్చిందని వారికిస్పష్టం చేశారు. 2014లో ఖమ్మం జిల్లా ఆ పరిసర ప్రాంతాలకు చెందిన 1895 మంది నిరుపేదలను గుర్తించి ఒక్కొక్కరికి 100 గజాల చొప్పున 2014 జనవరి నెలలో భూదాన్ సమస్తవారు పట్టాలను ప్రొసీడింగ్స్ ద్వార ఇచ్చారని అన్నారు. ఈ భూమికి తూర్పు వైపున సుల్తాన్పూర్ నుండి కస్తూర్బా స్కూల్ వరకు సరిహద్దులు నిర్ణయించారన్నారు అదేవిధంగా ఉత్తర, దక్షిణ, పరమడ వైపు కూడా సరిహద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అందులో పేదవాళ్లయినటువంటి 1895 మంది తమ యొక్క తాహతకు తగ్గట్టుగా తాత్కాలిక ఇళ్లను గాని రేకుల షెడ్లను గాని పూరి గుడిసెలు గాని వేసుకొని నివసిస్తున్నటువంటి వారికి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు వారు కూడా ఉత్తర్వులు జారీ చేసిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కరెంటు సదుపాయము, తాగునీటి సదుపాయము, డ్రైనేజీ సదుపాయం,రోడ్ల సదుపాయం కల్పించాలని కూడా హైకోర్టు వారు ఆదేశించినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా ఆ 1895 మంది ఎలాగోలాగా అక్కడ నివసం అంటున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆ భూమి విలువ నేడు గజానికి పదివేల రూపాయల నుండి 60 వేల రూపాయల ధర పలకడంతో దాదాపుగా 9మంది అక్రమార్కులు ప్రభుత్వ పెద్దల సహకారంతో ఎలాగో ఆ భూమిని కొట్టేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయించాలనే ఉద్దేశంతో ఆ 1895 మందికి బెదిరింపులకు దిగుతూ ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే ఖమ్మం జిల్లా వెలుగుమట్ల గ్రామంలో గత పది రోజుల నుంచి జరుగుతున్నటువంటి గొడవ దానికి ప్రభుత్వ పెద్దలుగాని అధికార యంత్రాంగం కాని ఎలాంటి ముందు సూచనలు లేకుండా 1895 ఇండ్లను కూల్చివేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని సభ్యసమాజమంతా ఖండించాల్సినటువంటి అవసరం ఉందని కోరారు. ఈ చర్యకు బాధితులకు అండగా నిలవడం కోసం ప్రజా సంఘాలు గాని పార్టీల పెద్దలు గాని ప్రజాప్రతినిధులు గాని మద్దతు చేస్తున్నందుకు బాధితులకు అండగా నిలుస్తున్నందుకు వాళ్లకు చిలకమర్రి నరసింహ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు బాధితులకు అండగా నిలవాలని తెలంగాణ ప్రజలను కోరారు.

## కొత్తకాపు ఈశ్వరమ్మ మండపము ప్రారంభోత్సవంలో పాల్గొన్న

### - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.సిద్దం. ఉజ్వల్ రెడ్డి




**జహీరాబాద్, మార్చ్ 06(ప్రజా జ్యోతి న్యూస్):** పట్టణంలోని మాణిక్ ప్రభు విధి ప్రాంతానికి చెందిన కొత్తకాపు కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం నూతనంగా నిర్మించిన కొత్తకాపు ఈశ్వరమ్మ మండపాన్ని జహీరాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి వారికి కొత్తకాపు కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్,జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ వైస్ యం.పి.పి రాములు,సీనియర్ నాయకులు పట్లోళ్ళ.శ్రీకాంత్ రెడ్డి,సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి,కౌన్సిలర్ అరుణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,అశ్విన్ పాటిల్,కిరణ్ కుమార్ గౌడ్, రవి,పవన్ మరియు కొత్తకాపు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపల్ లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికకు ఘన ప్రారంభం






**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 06:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు శుక్రవారం చైర్ పర్సన్ శ్రీమతి. కానుగు రాధిక భూపతి రాజు మరియు వైస్ చైర్పర్సన్ దొంతి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉదయం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయడం మరియు తదనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్ గౌరవ వైస్ చైర్ పర్సన్, గౌరవ కౌన్సిలర్, మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ మెప్మా సిబ్బంది, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో నర్సాపూర్

### - 99 రోజుల లక్ష్యం.. పట్టణ ప్రగతే ధ్యేయం

### - మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీరాజు యాదవ్






**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం నర్సాపూర్ పురపాలక సంఘంలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. మున్సిపల్ చైర్‌పర్సన్ మాచునూరి లక్ష్మీరాజు యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించడమే ఈ 99 రోజుల ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని, పారదర్శకమైన పాలనను ప్రజలకు చేరువ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అధికారులతో కలిసి అభివృద్ధి పనులపై ప్రతిజ్ఞ చేసిన అనంతరం స్వయంగా పారిశుధ్య పనుల్లో పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నరసమ్మ, సుధీర్ గౌడ్, అఫ్రీన్, దుర్గప్పగారి సరళ, తహసీల్దార్ శ్రీనివాస్, సిఐ జాన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాంచరణ్ రెడ్డి, మెప్మా సిబ్బంది మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## రాయికోడ్‌లో రైతులకు ఆధారిత శిక్షణ కార్యక్రమం





సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో నేడు ౼ా ఆధారిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర వ్యవసాయం, పంటల సాగు, పశుపోషణ, కోళ్ల పెంపకం, చేపల పెంపకం, తోటల సాగు వంటి అంశాలపై శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయం ద్వారా రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటలు, పశువులు, కోళ్ళు, చేపలు వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను సమన్వయంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించడం, భూమి-నీరు-శ్రమ వంటి వనరులను సమర్థంగా ఉపయోగించుకోవడం ద్వారా రైతులు సంవత్సరమంతా స్థిరమైన ఆదాయం పొందవచ్చని వివరించారు. సమగ్ర వ్యవసాయం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా మట్టిసారం కూడా మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కచూర్ రావు, ౼ా బసంత్పూర్ శాస్త్రవేత్త విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి సారిక, రాయికోడ్ గ్రామ సర్పంచ్ రాధా తుకారాం, వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిల్, దీపిక, కల్పన, అర్చన, శివ కుమార్, నవీన్ కుమార్, ఆత్మ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బర్దీపూర్ ఆశ్రమంలో వైభవంగా దత్తగిరి మహారాజ్ ఆరాధన మహోత్సవాలు

**-ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు-డా సిద్ధం.ఉజ్వల్ రెడ్డి**

**జహీరాబాద్ మార్చి 06(ప్రజా జ్యోతి న్యూస్):**
ఝరాసంగం మండలంలోని సుప్రసిద్ధ బర్దీపూర్ ఆశ్రమం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. శ్రీ దత్తగిరి మహారాజ్ వార్షిక అమర తిథిని పురస్కరించుకుని గురువారం ఆశ్రమ ప్రాంగణంలో మహా మృత్యుంజయ మంత్ర శత సహస్ర జపయజ్ఞం, దత్తహోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్ధం ఉజ్వల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బర్దిపూర్ ఆశ్రమ అప్ప వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ... దత్తగిరి మహారాజ్ వంటి మహనీయుల ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని,లోక కళ్యాణం కోసం నిర్వహించిన ఈ జపయజ్ఞం అందరికీ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాటు సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అశ్విన్ పాటిల్, జగదీశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# కౌడిపల్లిలో రక్షిత నీటి ట్యాంకులకు నీటి శుద్ధి యంత్రాల ఏర్పాటు

**-మండల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 6:**
మెదక్ జిల్లా కౌడిపల్లి గ్రామ ప్రజలకు సురక్షిత తాగునీటి సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో సింగపూర్ నాణ్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆర్థిక సహాయంతో సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా స్వచ్ఛంద సంస్థ బృందం సభ్యులు గ్రామంలో రెండు రక్షిత నీటి ట్యాంకులకు నీటి శుద్ధి యంత్రాలను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చందం కృష్ణ గౌడ్ సమక్షంలో జరిగింది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా స్వచ్ఛంద సంస్థ బృంద సభ్యుడు శంకర్ పూనం తెలిపారు. సింగపూర్ యూనివర్సిటీ ఆర్థిక సహాయంతో రక్షిత నీటి ట్యాంకులకు స్వయం చాలక క్లోరినేషన్ శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని ఆటోమేటిక్‌గా క్లోరినేషన్ చేసి శుద్ధి చేయడం ఈ యంత్రాల ముఖ్య లక్షణమని వివరించారు. ఈ సందర్భంగా సింగపూర్ యూనివర్సిటీ నుంచి వచ్చిన జోజో ఫిన్, డాక్టర్ సంతోష్ పాటకు అలాగే స్వచ్ఛంద సంస్థ బృంద సభ్యులు రవి, పూనం, ప్రభాత్, శంకర్, మల్లికార్జున్, చంద్ర, దేవేందర్, రవిలను గ్రామ సర్పంచ్ చందం కృష్ణ గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీవో రామారావు, మిషన్ భగీరథ విశ్వసాయి, ఏపీఓ పుణ్యాదాస్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు కౌడ శ్రీనివాస్ గుప్తా, ఉడత రాజు గుప్తా, వార్డు సభ్యులు దేవేందర్ లక్ష్మీ శరత్ కుమార్ మక్బూల్ రమేష్ నాయక్ సందీప్ బొంతమ్మ సంగప్ప , గ్రామ నాయకులు పుండరీకం గౌడ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మునిపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా తనిఖీ బృందం

**మునిపల్లి మార్చి 6 ప్రజాజ్యోతి:**
తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి రెండు సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన తొలి మెట్టు (ఖీంచీ) మరియు ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన ఎఫ్ఎల్ఎస్ కార్యక్రమాల అమలును, అలాగే ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న వసతులను మరియు ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించడానికి ఈ విద్యాసంవత్సరంలో ప్రతి వంద పాఠశాలలకు గాను ఒక తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ తనిఖీలో భాగంగా నోడల్ అధికారి సురేష్ మరియు జిల్లా రిసోర్స్ పర్సన్ వల్లభ్ జోషి మునిపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి, పాఠశాలలో కల్పిస్తున్న వసతులు, రిజిస్టర్‌లు మరియు ఇతర రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల తరగతి బోధనను పరిశీలించడం తో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను వ్యక్తిగతంగా పరీక్షించారు. ఉపాధ్యాయుల బోధన పట్ల మరియు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇంకా మెరుగైన బోధన కోసం పాఠశాల ఉపాధ్యాయులకి తగు



సలహాలు, సూచనలు అందించారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తనిఖీ బృంద సభ్యులు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తనిఖీ బృంద సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, ఉపాధ్యాయులు మధురిమ, కవిత, అరుణకుమారి, చంద్రమౌళి, బుష్రా మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు ఆపన్నహస్తం

**- మానవత్వాన్ని చాటుకున్న నామ స్రవంతి రవికిరణ్**

**- బాధితులకు 20వేల రూపాయల నగదు సహాయం అందజేత**



**జహీరాబాద్, మార్చ్ 06(ప్రజా జ్యోతి న్యూస్):**
కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడంలో తాము ఎప్పుడూ ముందుంటామని జహీరాబాద్ నేత నామ స్రవంతి రవికిరణ్ మరోసారి నిరూపించుకున్నారు. స్థానిక సుభాష్‌గంజ్ ప్రాంతంలో అగ్నిప్రమాదానికి గురైన వ్యాపార దంపతులకు ఆమె భరోసా నిచ్చారు. జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గంజ్ ప్రాంతంలో శృతి, నరేందర్ దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా సాయి కన్ఫెక్షనరీ పేరుతో అద్దె దుకాణంలో వ్యాపారం నిర్వ హిస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే, గత నెల ఫిబ్రవరి 19వ తేదీ



అర్ధరాత్రి దుకాణంలో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ సంభవించింది. ఈ ప్రమాదంలో దుకాణంలోని సరుకు మొత్తం దగ్ధమై బూడిద పాలవ్వడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. విషయం తెలుసుకున్న నామ స్రవంతి రవికిరణ్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కష్టపడి నిర్మించుకున్న వ్యాపారం కళ్లముందే కాలి పోవడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న సామాన్యులకు అండగా ఉండటమే మా లక్ష్యమని. అగ్ని ప్రమాదం వల్ల సర్వం కోల్పోయిన ఈ కుటుంబానికి అండగా ఉండాలని వారి వ్యాపారం మళ్ళీ కొనసాగడానికి తమ వంతు సహకారంగా 20వేల రూపాయల నగదును అందజేశారు.. కార్యక్రమంలో ది గ్రైన్ ఌ సీడ్స్ మర్చంట్ సుభాష్ గంజ్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ పాటిల్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ గుప్తా, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రతిఫలం ఆశించకుండా చేసేదే సేవా

**-సేవా అనే ఆలోచన మంచి నిర్ణయం -మెదక్ లో డే కేర్ సెంటర్ ను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే**



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి):**
సేవ చేయాలనే ఆలోచన రావడం గొప్ప విషయమని మెదక్ ఎంపి రఘునందన్ రావు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ఎమ్మెల్యే రోహిత్ రావు తో కలిసి ఎంపీ రఘు నందన్ రావు శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సేవా సంఘం యన్.జి.ఒ ఆధ్వర్యంలో డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అయన అభినందించారు. సేవ అంటే ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా నిస్వార్థ సేవ చేయడం అనే భావన . సేవా అనేది సంస్కృత పదం, దీని అర్థం 'నిస్వార్థ సేవ'. ఇటువంటి సేవలు ఇతర మానవులకు లేదా సమాజానికి ప్రయోజనం చేకూర్చడానికి నిర్వహించబడతా యన్నారు. వృద్ధులకు క్యారం బోర్డు, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలతో వారు అలసట తీర్చుకోవడంతో పాటు సమయాన్ని ఇక్కడే గడప డానికి అవకాశం కల్పించిన నిర్వాహకుల నిర్ణయం హర్షించ దగ్గ విషయమన్నారు. సేవా సంఘం కు తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ సంఘం వారు కోరిన బ్యాట్రి



వెహికల్ ను త్వరలోనే అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, కౌన్సిలర్ లు టీ శివ రామకృష్ణ, గంట సంపత్, సంఘ శ్రీకాంత్,డిడబ్ల్యూఓ హేమ భార్గవి, నాయకులు గడ్డం శ్రీనివాస్, నాయిని ప్రసాద్, మందుల గంగాధర్, బొజ్జ పవన్, మ్యాడం బాలకృష్ణ, సుభాష్ చంద్ర బోస్, రాగి అశోక్,సేవా సంఘం ఆర్గనైజర్ సున్నం సతీష్,(ఎన్ జి ఓ సేవ సంఘం )మేనేజర్ గోపాల్, జ్యోతి, రాజు, కామారెడ్డి సంధ్య షాహిన్ సుల్తానా, ఏఎన్ ఎం భార్గవి గంగాధర్, శ్రీధర్ సేవా సంఘం సభ్యులు సునంద, సంధ్య, సౌజన్య, గీత, అర్చన, లావణ్యసీనియర్‌సిటీజన్‌లుజగదీశ్‌చంద్ర,కృష్ణమూర్తి,గంగాధర్,శంకరగౌడ్,శ్రీహరి,నాగభూషణం,చోళ పవన్, గోలి కుమార్ , చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు.

# తలా తోక లేని విద్యా కమిషన్ను రద్దు చేయాలి

## రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు వార్తలు రాస్తున్న రాగి రాములు

**ప్రజా జ్యోతి రామాయంపేట మార్చి ఆరుః**
తెలంగాణ విద్యా విధానం రూపకల్పనకు కావాల్సిన సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు నియమించబడిన తెలంగాణ విద్యా కమిషన్ ఉపాధ్యాయ వృత్తిని వేతనంతో వెలకట్టడం అత్యంత దురదృష్టకరం. ఇది ఉపాధ్యాయ వృత్తికి అవమానకరం. ఉపాధ్యాయులకు ఇచ్చేది వేతనం కాదు---అది గౌరవభృతి. ఈ సృష్టిలో వెలకట్టలేని వృత్తి ఏదైనా ఉందంటే అది ఉపాధ్యాయ వృత్తి మాత్రమే.అణగారిన వర్గాల పిల్లలకు విద్యాగంధం ప్రభుత్వ పాఠశాలల ద్వారానే అందుతుంది. ప్రస్తుతం ఈ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ పేద వర్గాలకు అనేక అంశాలలో తీవ్ర నష్టం కలిగించేలా ఉంది. ఉపాధ్యాయుల వేతనాలు తగ్గించాలనే ప్రతిపాదన అత్యంత విచారకరం, కడుపు మండే విషయం. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం కూడా అవుతుంది. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు ఇస్తున్నారు. అది ఈ విద్యా కమిషన్ పెద్దలకు కనిపించలేదా ముఖ్యంగా, ఈయన గారు అక్కడే పనిచేసి వచ్చారు కదా!జీతాలు ఎక్కువ ఇస్తున్నారన్నా, 30--40 సంవత్సరాలు యవ్వనం మొత్తం ప్రభుత్వానికి, ప్రజలకు సేవ చేసి ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులు, ఉద్యోగులకు చెందాల్సిన బకాయిలను వెంటనే ఇవ్వాలనే ప్రతిపాదన మాత్రం ఈ కమిషన్ పెద్దలకు గుర్తుకురాలేదు.ఈ కమిషన్లో తరగతి గది బోధనలో, విద్యారంగంలో విశేష అనుభవం ఉన్నవారు ఎవరున్నారో ప్రభుత్వం చెప్పాలి. విద్యారంగంలో అనుభవం లేని వ్యక్తులతో విద్యా రంగ మార్పులు, మానవ వనరుల నిర్మాణం ఎలా సాధ్యం? ఇలాంటి కమిషన్ ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వపు పెద్ద తప్పిదం. దీన్ని బట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి పూర్తిగా ప్రైవేట్, కార్పొరేట్ పరం చేయాలనే కుట్ర జరుగుతోందని అనుమానం కలుగుతోంది.ఇప్పటికే మేధావులు రాష్ట్రం, దేశం విడిచి వలస వెళ్తున్నారు. అనేక మంది విజ్ఞానవంతులు సాఫ్ట్వేర్, వైద్య, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు వెళ్తున్నారు కానీ ఉపాధ్యాయ వృత్తిలోకి రావడానికి ఆసక్తి చూపడం లేదు. ఇప్పుడు ఈ రిపోర్ట్ అమలు అయితే ప్రజ్ఞా పాటవాలు ఉన్న మేధావులు ఉపాధ్యాయ వృత్తిలోకి రానే రారు. అంటే ప్రభుత్వమే విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోందా అన్న అనుమానం తప్పదు. దీని వల్ల అణగారిన వర్గాల పేద పిల్లలకు తీవ్ర నష్టం జరుగుతుంది. తస్మాత్ జాగ్రత్త. తద్వారా భవిష్యత్తులో దేశానికే నష్టం జరుగుతుంది. విద్యారంగాన్ని ఆదాయం--వ్యయాలతో ముడిపెట్టకూడదనే విషయం ఈ గొప్ప విద్యా కమిషన్ పెద్దలకు తెలియదా.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా మాది సంపన్న రాష్ట్రం అని అత్యధికంగా జీతాలు తీసుకుంటున్నారు. కొంతమంది మాజీ ప్రజా ప్రతినిధులు రెండు – మూడు పెన్షన్స్ తీసుకుంటున్నారు. మరి విద్యారంగంపై సరైన అవగాహన లేని ఈ విద్యా కమిషన్ ఈ విషయాన్ని కూడా తమ రిపోర్ట్లో చేర్చితే బాగుండేది.రాష్ట్రంలో ఇప్పటికే ప్రభుత్వం, పంచాయితీరాజ్, ఎయిడెడ్, కెజిబివి, మోడల్, రెసిడెన్సియల్,ాజ, ా, దీజ,మైనార్టీ గురుకులాల స్కూల్స్ , ప్రయివేట్ ఇలా అనేక రకాలుగా ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నవోదయ స్కూల్స్, కేంద్రీయ విద్యాలయాలు ఉన్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్న పి.ఎమ్.శ్రీ స్కూల్స్ ఉన్నాయి. ఒక్కొక్క ప్రభుత్వం వచ్చి ఒక్కోరకమైన శిక్షణలు, స్కూల్స్ ను ప్రారంభిస్తుంది. ఇప్పటికే ఉన్న స్కూల్స్ ను గాలికి వదిలేస్తున్నారు. మళ్ళీ ఇప్పుడున్న ప్రభుత్వం పబ్లిక్ స్కూల్స్ అంటుంది.మళ్ళీ మరొకాయన వచ్చి మరోటి అంటారు. దీనితో ఉపాధ్యాయులు బదనాం కావడం జరుగుతుంది. అందుకే పాఠశాల విద్యను రాజకీయాలకు సంబంధం లేని ఒకే స్వతంత్ర యాజమాన్యం కిందకు తీసుక రావాలి. నాణ్యమైన విద్యను అన్నికులాల వారికి ఒకే దగ్గర అందించాలి.ప్రస్తుతం స్కాలర్షిప్లు పొందేది అత్యధికంగా గ్రామీణ పేద కుటుంబాల పిల్లలే. ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్లు సకాలంలో అందక వారి చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయి. ఈ రిపోర్ట్ అమలు అయితే స్కాలర్షిప్ లు రాక వీరి భవిష్యత్తు ఏమవుతుంది? ఇది కార్పొరేట్ విద్యా సంస్థలకే లాభం చేకూరుస్తుంది. పేదలకు ఉన్నత విద్యను దూరం చేస్తుంది. విద్యార్థి తన మాతృభాష/ ప్రాంతీయ భాషలో ఐదవ తరగతి వరకు తప్పనిసరిగా చదవాలని జాతీయ విద్యా విధానం సూచిస్తుంది. మాతృభాషను నేర్చుకోవడంవల్ల విద్యార్థిలో పఠన శక్తీ, సృజనాత్మకత పెరుగుతుంది అని ప్రపంచ సైకాలజిస్ట్ ల ప్రతిపాదన. దీనిని ఆధారం చేసుకునే ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలని దేశ పార్లమెంట్ ఆమోదిచింది. దేశమంతా చీజ్రూ 2020 అమలుకు శ్రీకారం చుట్టాయి. ఊరంత ఒకవైపు ఉలిపిరికట్ట ఒకవైపు అన్నచందంగా ఉంది ఆకునూరి కమీషన్ నివేదిక. త్రి భాష సూత్రం (తెలుగు, హిందీ, ఇంగ్లీష్) అంటూ తెలుగు/ఉర్దూ ప్రథమ భాషగా సూచించడంలోని అంతరార్థం ఆకునూరే వివరించాలి. ఇది (తెలంగాణ) తెలుగు ప్రాంతమా లేక (నిజాం) ఉర్దూ ప్రాంతమా అనే సందేహం కలుగుతుంది. ఇందులో ఏలిన వారి సైద్దాంతిక పాలసీ కొట్టొచ్చినట్టు కనపడుతుంది. అదేంటంటే తెలుగంటే ఉర్దూ, ఉర్దూ అంటే తెలుగు అనీ ప్రతిపాదిస్తూ పాలకుల రాగానికి వంతపాడినట్లుంది ఆకునూరి సూచన. ఇప్పటికే తెలుగు భాషను పెద్ద మొత్తంగా ఇంగ్లీష్ మింగేసింది. మినుకు మినుకు మంటున్న తెలుగును అంతమొందిచాలని సమాంతరంగ ఉర్దును సూచించడం తెలుగు భాషను, తెలంగాణయాసను పాతాలానికి తొక్కేయడమే అన్నది వాస్తవం. ఈ తెలంగాణ విద్యా కమీషన్ భయంకరమైన ప్రతిపాదనలను తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలి. తెలంగాణలో మాతృభాష తెలుగును కనీసం ఐదవతరగతి వరకైన అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.ప్రాథమిక పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకు పీజీ, బీఈడ్ తప్పనిసరి అని ప్రతిపాదించడం కూడా అనవసరం. పేద కుటుంబాల పిల్లలు ఎంతమంది పీజీ వరకు చదువగలరో ఆలోచించాలి. కలెక్టర్ కావడానికి డిగ్రీ సరిపోతుంది కానీ ప్రాథమిక ఉపాధ్యాయుడు కావాలంటే పీజీ కావాలంటారా? జీతం మాత్రం కలెక్టర్ కంటే తక్కువగా ఇవ్వాలంటారా ఇది ఎక్కడి న్యాయం? ప్రాథమిక బోధనకు డిగ్రీ ం ఖజ లేదా దీ.జుఃం సరిపోతుంది. పీజీలు అవసరం లేదు.పన్నెండో తరగతిలో మాత్రమే బోర్డు పరీక్ష నిర్వహించడం సరైంది కాదు. పదో, పన్నెండో తరగతుల్లో తప్పనిసరిగా బోర్డు పరీక్షలు నిర్వహించినప్పుడే నాణ్యమైన విద్య సాధ్యం. లేకుంటే విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో నిర్లిప్తత పెరుగుతుంది. పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు 3--4 నెలలు ప్రత్యేక శిక్షణ ఇచ్చి మళ్లీ పరీక్ష నిర్వహించి పదకొండో తరగతికి పంపాలి. పన్నెండో తరగతిలో ఒక్కసారే బోర్డు పరీక్ష అంటే అనేక మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యి కూలీలుగా మారే ప్రమాదం ఉంది. ఉన్నత విద్య అవకాశాలు కోల్పోతారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్పందించి ఈ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ను పరిగణలోకి తీసుకోకుండా.

విద్యారంగంలో నిష్ణాతులైన విద్యావేత్తలతో కొత్త కమిటీ ఏర్పాటు చేసి మళ్లీ అభిప్రాయాలు సేకరించాలని కోరుతున్నాను. లేకపోతే ఆ విద్యా కమిషన్ను వెంటనే రద్దు చేయాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని ఈ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలి.

# కాంగ్రెస్ పాలన లో అభివృద్ధి

### గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ

### మెదక్ ఎమ్మెల్యే.. మైనంపల్లి రోహిత్ రావు






ప్రజా జ్యోతి రామయంపేట్. మార్చ్ 6ః రామాయంపేట మండలంలో లక్ష్మాపూర్ వెంకటాపూర్ ఆర్ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నమెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలల్లో సంక్షేమ పథకాలు అభివృద్ధి మా లక్ష్యం అని ఆయన అన్నారు... ఆర్ వెంకటాపూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమంలో ఫారెస్ట్ లో పిట్టల వాడ రోడ్డు సౌకర్యం చేయాలని గ్రామానికి 30 నుంచి 40 లక్షల నిధులు కావాలని గ్రామంలో డ్రైనేజీ సమస్య రోడ్డు సమస్య పరిష్కారం అంగన్వాడి స్కూల్ కు 10 లక్షలు మంజూరు భూమి పూజ చేశారుసర్పంచ్ ఉమా రాణి సంజీవరెడ్డి ఎమ్మెల్యేను కోరారు గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల నిధులు తో శిలాఫల్కా ప్రారంభించారు,,, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి రామాయంపేట ఏడవ వార్డుకౌన్సిలర్ గజవాడ నాగరాజు రంజిత్ శ్రీధర్ రెడ్డి గుగులోత్ రవి రమేష్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు బాలాజీ పటేల్ కుటుంబాన్ని పరామర్శించిన

### జి ఎం ఆర్ టీం

### బి ఆర్ ఎస్ పార్టీనాయకులు నాయకులు నారాయణఖేడ్

**నారాయణఖేడ్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి)ః**
కంగ్టి మండలం చాప్ట బి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లెకర్ బాలాజీ పటేల్ మరణించిన విషయం తెలుసుకున్న జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జి ఎం ఆర్ టీం సభ్యులు.అనంతరం అమెరికా లో ఉన్న జి ఎం ఆర్ వీడియో కాల్ ద్వారా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి అన్ని విధాల అండగా ఉంటానని ధైర్యం చెప్పినారు.ఈ కార్యక్రమంలో జి ఎం ఆర్ సోదరుడు మాజీ సొసైటీ చైర్మన్ గుఱ్ఱపు జెలేందర్, రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, కంగ్టి మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం,కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,దామరగిద్ద మాజీ సర్పంచ్ శంకర్ సాగర్,జిరిగి తండ ఉప సర్పంచ్ సురేష్,మార్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు జ్ఞానేశ్వర్,చిమల్పాడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బస్వరాజ్ పటేల్,మార్డి బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్ణం రాజు,చాప్ట గ్రామ పార్టీ నాయకులు సంగప్ప,జి ఎం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్,శివాజీ పాటిల్,దశరథ్ పటేల్, లక్ష్మణ్,సంగప్ప పటేల్,విశ్వనాథ్, రాజు,జారప్ప,మల్లప్ప పాల్గొని బాలాజీ పటేల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# పలు వివాహ వేడుకలో పాల్గొని వాదువరులను ఆశీర్వదించిన పి చంద్ర శేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్ మార్చ్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి) :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గశీ లోని వివిధ మండలల గ్రామలలో నాయకుల, కార్యకర్తల ఆహ్వానం మేరకు వివాహ వేడుకలలో పాల్గొని వదు వరులను వారివారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు



తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల పట్లోల చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో సంజీవ్ పాటిల్ మాజీ సర్పంచ్,నాగిరెడ్డి, రమేష్, శంకర్,శివకుమార్ అనిల్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భావి ఇంజనీర్లకు 'యాష్రే' దిశానిర్దేశం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**
స్థానిక బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శ్రీ విష్ణు విద్యాసంస్థల ఆధ్వర్యంలో 'అమెరికన్ సొసైటీ ఆఫ్ హీటింగ్, రిఫ్రిజిరేటింగ్ అండ్ ఎయిర్-కండిషనింగ్ ఇంజనీర్స్' విద్యార్థి విభాగాల సంస్థాపన వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. సంస్థ అంతర్జాతీయ అధ్యక్షుడు బిల్ మెక్ఖ్వాడే ముఖ్య అతిథిగా విచ్చేసి బీవీఆర్ఐటీ నర్సాపూర్, హైదరాబాద్, ఎస్వీసీడబ్ల్యూ భీమవరం చాప్టర్లను ప్రారంభించి మాట్లాడారు.. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు, మౌలిక సదుపాయాల పెరుగుదలతో హెచ్వీఏసీ రంగానికి డిమాండ్ పెరిగిందని, విద్యార్థులే ఈ పరిశ్రమకు భవిష్యత్తని పేర్కొన్నారు. ఎస్వీఈఎస్ కార్యదర్శి ఆదిత్య విస్సం మాట్లాడుతూ.. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాల పెంపునకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో యాష్రే ప్రతినిధులు వేమా రెడ్డి, సుధాకర్, డాక్టర్ కపిలన్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే తదితరులు పాల్గొన్నారు. నూతన విద్యార్థి సభ్యులు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు.

## మల్లగౌడ్ మానవరాలి వివాహ వేడుకల్లో యువనేత సాగర్ శెట్కార్



**నారాయణఖేడ్ మర్చ్ 6( ప్రజా జ్యోతి):**
సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణాఖేడ్ మండల్ హన్మంత్ రావు పేట్ గ్రామానికి చెందిన మల్లగౌడ్ మానవరాలి వివాహ వేడుకల్లో యువనేత సాగర్ శెట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్కౌన్సిలర్వివేకానందమహేందర్,నారాయణాఖేడ్ నియోజికవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ కరాటే పోటీల్లో విజేతలకు బెల్టులు. ప్రశంసా పత్రాలు అందజేసిన చైర్ పర్సన్

**సదాశివపేట మార్చి 6 ప్రజాజ్యోతి:**
సదాశివపేట పట్టణంలో నిర్వహించిన జపాన్ కారాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెల్టు గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థు లు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సదాశివపేట మున్సిపల్ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి మరియు 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత లు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి వారుమాట్లాడారు ఆత్మరక్షణ కోసం కరాటే ఉపయోగపడుతుందని. విద్యార్థులకు పాటు క్రీడలు. కరాటే తదితర ఆటలలో ఆసక్తి చూపాలన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం తో పాటు మేధో శక్తి పెరుగుతుందని. ఆత్మ రక్షణ కోసం కరాటే సాధన నేర్చుకోవాలన్నారు. అనంతరం ప్రతిభావంతులైనచిన్నారులకు సర్టిఫికెట్స్ బెల్ట్స్ అవార్డులను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ కె శంకర్ గౌడ్, శ్రీ చందర్ డిస్టిక్, లింగం, శేఖర్, రామకృష్ణ, పూజ, అనూష ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ టీమ్.మాజీ మున్సిపల్వైస్చైర్మన్పిల్లోడివిశ్వనాథంమరియునాయకులుపాల్గొన్నారు.

## జోగిపేటలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి

**అందోలు, మార్చి06, (ప్రజా జ్యోతి):**
తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రగతి కార్యాచరణలో భాగంగా 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని అందోలు-జోగిపేట పురపాలక సంఘ కార్యాలయములో శుక్రవారం చైర్మన్ యస్.కృష్ణా రెడ్డి లాంచనంగా ప్రారంబించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తేది 06.03.2026 నుంచి 12.06.2026 వరకు 99 రోజుల పాటు పట్టణములో వివిధ కార్యక్రమాలు చేపట్టడము జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సానిటేషన్ నిర్వహణతో పటు మహిళా సాధికారత, స్కిల్ డెవలప్మెంట్ తో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రముఖుల




చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎ.రవీందర్, కౌన్సిలర్లు, మెప్మా టి యం సి బిక్షపతి, ఆర్.పి లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి- స్వచ్ఛతకు ప్రజల మద్దతు

**-తూప్రాన్లో 350 మందితో భారీ ప్రజా ర్యాలీ, స్వచ్ఛతకు సామూహిక ప్రతిజ్ఞ**

**-మున్సిపల్ ఛైర్ పర్సన్ బొంది రజని, వైస్ ఛైర్ పర్సన్ కొక్కొండ సమత**

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 6:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తూప్రాన్ పట్టణంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ బొంది రజని, వైస్ ఛైర్ పర్సన్ కొక్కొండ సమత, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ బి. శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాఠశాల విద్యార్థులు మరియు మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో మొత్తం 350 మందికి పైగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ర్యాలీ అనంతరం అందరూ కలిసి ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రతిజ్ఞ చేశారు. అలాగే పట్టణంలోని పలు వార్డుల్లో రోడ్ల పక్కన ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తూ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ




కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, అలాగే గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులమధ్యాహ్న భోజనం పరిశీలన

**మండల విద్యాధికారి, ఎన్ శంకర్**

**సదాశివపేట మార్చి 6 ప్రజాజ్యోతి:**
పట్టణంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల రహమత్ నగర్ మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెంబర్-1 పాఠశాలలను శుక్రవారంసందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగాప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల రహమత్ నగర్ లో విద్యార్థులకు నిర్వహించిన ఎఫ్.ఎల్.ఎన్ మరియు ఎఫ్.ఎల్.ఎస్(మాక్ టెస్ట్) పరీక్షలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెంబర్-1లో మధ్యాహ్న భోజన పథకం అమలును ఆకస్మికంగా పరిశీలించడం జరిగిందని. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటగది నిర్వహణ, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అనే విషయాలను సమీక్షించడం జరిగిందని,విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలను కూడా తెలుసుకోవడం జరిగిందన్నారు.వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని వంట కార్మికులకు తెలిపారు,అలాగే తాగునీరు, పాత్రల పరిశుభ్రత, నిల్వ విధానం వంటి అంశాలను క్రమంగా పరిశీలించాలని,విద్యార్థుల ఆరోగ్యం మరియు పోషకాహారం దృష్ట్యా మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని పాఠశాల హెచ్.ఎంకు సూచించారు. ఈ పరిశీలనలో పాఠశాలల హెచ్.ఎంలు ఇన్కేషాప్ అలీ, శివకుమార్, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్, వంట కార్మికులు మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## బాల మార్తాండ్ మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్న చైర్ పర్సన్ దంపతులు

**సదా శివ పేట మార్చి 6 ప్రజాజ్యోతి:**
మోమిన్ పెట్ మండలంలోని నవపేట్ గ్రామం లోని ఆశ్రమం లో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ. 11 వార్డ్ కౌన్సిలర్ వైద్యం గోపి ప్రియాంక పవన్ దంపతులు స్థానిక ప్రభు మందిర్ అధ్యక్షుడు చిదానందం. బాలమార్తాండ మహారాజును కలిసి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ దైవ కృపతోనే ప్రజలు సుభిక్షమని. ఆ భగవంతుడు ప్రజలసేవ కోసం గెలిపించడం జరిగిందని. అందరికీ అందుబాటులోఉండి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత



స్థాయి పదవులు చేపట్టాలని ఆశీర్వ దించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిన

## మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ

**సదాశివపేట మార్చి 6 ప్రజాజ్యోతి:**
పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని పురపాలకసంఘం కమిషనర్ శివాజీ ఆధ్వర్యంలో శుక్ర వారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో మున్సిపాలిటి చైర్మన్ శ్రీమతి మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు.పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ శివాజి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి విద్యార్థి, విద్యార్థిని చురుకుగా పాల్గొనాలని సూచించారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, కళాశాల ప్రాంగణాన్ని అందంగా మరియు పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. చైర్ పర్సన్ అంజన మాట్లాడుతూ. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఇలాంటి వ్యాధులు దరి చేరవని. కళాశాల ఆవరణలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల శుభ్రత సంపూర్ణ ఆరోగ్యమని ఆమె తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు. చదువునేర్పిన కళాశాలకు గుర్తింపు



తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీూా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. మురళీకృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పులిమామిడి మమత, శజ్జి భాయ్, అనిత విష్ణువర్ధన్ రెడ్డి , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేయించారు. పురపాలక సంఘాలతో కలిసి మొత్తం 99 రోజుల ప్రణాళికతో ఈ కార్యక్రమం అమలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్ధులు, డాక్టర్ మురళీకృష్ణతో పాటు బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

## వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి.

**సదాశివ పేట మార్చి 6 ప్రజాజ్యోతి:**
గ్రామాల అభివృద్ధి పేదల సంక్షేమం అధికార కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపూర్గ్రామంలోఇందిరమ్మఇల్లుగృహప్రవేశంకార్యక్రమానికి ముఖ్య అతిథులు సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి . మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న లు హాజరై గృహప్రవేశం చేశారు. సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యమని. గ్రామ అభివృద్ధి కోసం పెద్దలు జగ్గారెడ్డి .నిర్మల జగ్గారెడ్డి. సహాయ సహకారాలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ ల పోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ . మండల బీసీ సెల్ అధ్యక్షుడు డి. కృష గారు ఉప సర్పంచ్ మహేందర్. వార్డ్ సభ్యులు ఢ మాజీ కోఆప్షన్ ఖలీల్ మరియు గ్రామ సెక్రటరీ ఇమ్రాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. నరేందర్. శ్రీకాంత్ ప్రేమనాథం మరియు



వివిధ గ్రామాల సర్పంచ్లు. బలరాం శ్రీనివాస్. మోహనగౌడ్. సత్యనారాయణ. దుర్గాప్రసాద్.మండలకాంగ్రెస్ నాయకులు. నవీన్. ప్రభు. చింటుగౌడ్. రత్నాకర్ రెడ్డి. మాచెందర్. కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూలీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం

## జాతీయ ఉపాధి హామీ పథకం రక్షించుకుందాం

## సి పి యం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్

**సదాశివపేట మార్చి 6 ప్రజాజ్యోతి:**
ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర కు వ్యతిరేకంగా పోరాడుదామని ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందామని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తంగడపల్లి మద్దికుంట గ్రామాల్లో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుని వారి ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 200 రోజు పని కల్పించాలని ప్రతి రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కనీసం కూలి రోజుకు 200 రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పని ప్రదేశానికి పోవడానికి రవాణా కోసం ఖర్చు. గడ్డపార సాన పెట్టుకోవడానికి ఖర్చు కూలీల పెట్టుకోవాల్సిన అవసరం వస్తుంది అన్నారు. వచ్చిన కూలి ఖర్చు అయిపోతే కూలీలకు ఏ విధంగా ఆదాయం పెరుగుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన అన్నారు . ఉపాధి



కూలీ పని చేస్తున్న ప్రతికూలికి గడ్డపార పారా ఇతర సౌకర్యాలు తక్షణమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ పని చేయబట్టి రెండు నెలలు అవుతుంది ఇంతవరకు కూలి డబ్బులు రాలేదు అన్నారు ప్రతి వారం కూలీ డబ్బులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు ూ రమేష్ గౌడ్ , ఉపాధి కూలీలు మధు సురేష్ బందయ్య చిన్న గొల్ల మల్లమ్మ మానెమ్మ షాను మల్లమ్మ మేరీ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ స్థలంలో బోర్ పాయింట్ కు పూజ

## బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యు లు నెమలికొండ వేణుమాధవ్



**సదాశివపేట మార్చి 6 ప్రజాజ్యోతి:**
మండలంలోని రేజింతల గ్రామంలో రామాలయానికి ఇచ్చిన గడిల వంశస్థు ఇచ్చిన స్థలంలో శుక్రవారం నాడు బోరు వేయడానికి పూజా కార్యక్రమాన్ని బిజెపి మాజీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెమలికొండ వేణుమాధవ్ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతోనే త్వరలోనే రామాలయ నిర్మాణం చేసేందుకు ముందుకు రావాలన్నారు. పూజా కార్యక్రమంలో గడిల ప్రభాకర్ రెడ్డి. సిహెచ్ సత్యనారాయణ. నరేందర్ రెడ్డి. మచ్చేందర్. శంకర్ రెడ్డి. నరసింహారెడ్డి. రామకృష్ణ రెడ్డి. బసవరాజ్. మన్నె మోహన్. తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

## ఎమ్మెల్యే రోహిత్ రావు


## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో కౌన్సిలర్ రాజశేఖర్



**మెదక్( ప్రజాజ్యోతి ) మార్చి 06:** మెదక్ పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ అవారి రాజశేఖర్ బిఆర్ఎస్ పార్టీ నుండి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షతులై కౌన్సిలర్లు, నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చెరెందుకు సానుకూలంగా ఉన్నారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల బతుకులు మారుతాయన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం వల్ల ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు , వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మెదక్ పట్టణాన్ని అభివృద్ధి చేసి బల్దియా రూపురేఖలు మారుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ లు, నాయకులు ఉన్నారు.



# ఆడపిల్లల భవిష్యత్తుకు అండగా సర్పంచ్ విజయ వెంకట్రాం రెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 06:**
గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కొంతాన్‌పల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి చింతల విజయ వెంకట్రాం రెడ్డి గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు స్థిర నిక్షేపం (ఫిక్స్‌డ్ డిపాజిట్) రూపంలో రూ.5,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ క్రమంలోనే నేడు గ్రామానికి చెందిన ఉప్పరి మహేష్ -- రజిత దంపతులకు ఆడబిడ్డ పుట్టిన సందర్భంగా సర్పంచ్ విజయ వెంకట్రాం రెడ్డితన స్వంత నిధుల నుండి రూ.5,000లను అందజేశారు.ఆడపిల్లల భవిష్యత్ భద్రత,విద్యాభివృద్ధి మరియు సమాన హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.గ్రామంలో పుట్టే ప్రతి ఆడబిడ్డకు ఈ సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్లారం కుమార్, వార్డు సభ్యులు ఉప్పరి సంతోష్ కుమార్,సార శంకర్ లాల్,లక్ష్మారెడ్డి,రవీందర్ రెడ్డి,నరేష్,గ్రామ పెద్దలు,నాయకులు మరియు సీవీఆర్ యువజన సభ్యులు పాల్గొన్నారు.

# వైష్ణవి వివాహానికి పుస్తె మెట్టలు బహుకరించిన

## కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 06:**
శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన బబ్బురి పద్మ,కీర్తిశేషులు నాగ మల్లేశం యాదవ్ దంపతుల కుమార్తె వైష్ణవి వివాహ వేడుకకు శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి సన్నిహితులు ఈసారపు రాజు గౌడ్,అరుణ్,ద్వారా వధువుకు పుస్తె మెట్టలు బహుకరించారు.వారి వెంట శివ్వంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్,ఉప సర్పంచ్ గొల్ల స్వామి,వార్డు సభ్యులు ఉన్నారు.ఈ సందర్భంగా నూతన వధువుకు నాయకులు ఆశీస్సులు అందించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామ వార్డు సభ్యులు పిల్లి మధు,తలారి హనుమంతు,సీనియర్ నాయకులు అరుణ్, పెద్దపులి ఆంజనేయులు,బుర్ర విజయ్ గౌడ్,గుర్రాల బాలేష్,పెద్దపులి సతీష్,మొనగారి సతీష్,అందే నరసింహులు,యువ నాయకులు రవీందర్ ముదిరాజు,పిల్లి సుధాకర్,పెద్దపులి రాము,కమ్మరి రాము తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధిని దెబ్బతీసే "విబి జీ రామ్ జీ చట్టాన్ని" రద్దు చేయాలి

**-ఉపాధి కూలీల జోలికి వస్తే మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు**

**- రోజుకు రూ.800 కూలి రేటు పెంచాలి, 200 పని దినాలు కల్పించాలి**

**-ఫోటో క్యాప్చర్ రద్దు చేయాలి -సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
గ్రామీణ ఉపాధిని దెబ్బతీసే "విబి జీ రామ్ జీ చట్టాన్ని" రద్దు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ 2005 సం. లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పోరాడి సాధించుకున్నామని అన్నారు. దీనిపై నేడు సుమరు 30 కోట్ల మంది పేదలు ఆధారపడి జీవిస్తున్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకంను మార్చి భూసాములకు పెట్టుబడుదారులకు అనుకూలంగా మారుస్తుందని విమర్శించారు. హక్కు గా ఉన్న దాన్ని మార్చి నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. కూలీలకు ఉపయోగపడుతున్నటువంటి పనిని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వము అట్టి పనిని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.ఉపాధినిపాత పద్ధతిలోనే కొనసాగించాలని,ప్రతి కూలికి రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని,ప్రతి కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలని అన్నారు.పని జరిగిన చోట ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల జీవిత బీమా,మెడికల్ కిట్లు పనిముట్లు ఇవ్వాలని అన్నారు. ఉపాధి కూలీల జోలికి వస్తే కేంద్ర ప్రభుత్వం గద్దె దించడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వంతెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విబి జి – రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు,ఎల్ ఐ సి లో విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకరమైన నిర్ణయాలను ఉపసంహరించుకోవాని అన్నారు, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబి జి – రామ్ జీ స్కీమ్ ను తెచ్చి



రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసే విబి జీ రామ్ జీ చట్టంనీ రద్దు చేయాలని కోరారు. రోజుకు ఉపాధి కూలీలకు రూ 800 పెంచాలని డిమాండ్ చేశారు. కూలీలకు ఫోటో క్యాప్చర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఎర్రటి ఎండలో కనీసం మంచినీళ్లు కూడా లేవని అన్నారు. మంచినీళ్లు, టెంట్, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాల్ని అన్నారు. సమస్యలు పరిష్కారం కొరకు మార్చి 20 న కలెక్టర్ ఆపీస్ వద్ద జరుగు ధర్నా లో కూలీలు అధిక సంఖ్య లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కొండాపూర్ మండల కార్యదర్శి కే.రాజయ్య మండల కమిటీ సభ్యులు బాబురావు, నాయకులు అనిల్, రాంచందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు అర్జున్, ఉపాధి కూలీలు అమృతమ్మ,లక్ష్మమ్మ, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో మినరల్ వాటర్‌తో జాగ్రత్త

**-లేకపోతే ఆరోగ్యం అనారోగ్యం పాలు**

**-వేసవికాలంలో మినరల్ వాటర్ తో జాగ్రత్తలు! లేకపోతే ఆరోగ్యం అనారోగ్యం పాలు**





**కల్హే ర్. 6.మార్చిట ప్రజా జ్యోతి:**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన ప్రజలకు వేసి పాలెంలో పలు రకాల బ్యాక్టీరియా ఆమోబిసిస్ వ్యాధిలో బారిన పడకుండా ఉండాలంటే చౌకగా లభించే మినరల్ వాటర్ నాణ్యత పై అవగాహన ఉండాలి వాటి యొక్క శుభ్రతపై ఆరా తీయాలి పలు మండలాలు పద్దుల కొద్దీ వెలుస్తున్న మినరల్ వాటర్ సరఫరా ప్లాంట్ లో ఉన్నాయి వాటి యొక్క నాణ్యత శుభ్రత గురించి పూర్తి అవగాహన ఉండవలెను..బాటిల్స్, క్యాన్లలో పాచి పట్టిందా .. ఈ చిట్కాలతో బ్యాక్టీరియాకు చెక్ పెట్టండి!టి రుచి మారినా లేదా బాటిల్ లోపల వేలితో తాకినప్పుడు జిగటగా అనిపించినా.. అందులో బ్యాక్టీరియా చేరిందని అర్థం. ముఖ్యంగా బాటిల్ మూతలు, రబ్బరు రింగుల సందుల్లో ఫంగస్ పెరిగే అవకాశం ఉంది.ఖరీదైన కెమికల్స్ అవసరం లేకుండా మన వంటింట్లో దొరికే బియ్యం, నిమ్మరసం, బేకింగ్ సోడాతోనే వీటిని ఎలా డీప్ క్లీన్ చేయాలో తెలుసుకుందాం. **బేకింగ్ సోడా, వెనిగర్:**మొండి వాసనలను పోగొట్టడంలో ఇది దిట్ట. క్యాన్‌లో స్పూన్ల బేకింగ్ సోడా, అర కప్పు వెనిగర్ వేసి, గోరువెచ్చని నీటితో నింపి బాగా షేక్ చేయాలి. 15 నిమిషాల తర్వాత కడిగేస్తే బ్యాక్టీరియా మటుమాయం.**బియ్యం లేదా కల్లు ఉప్పు ట్రిక్:**క్యాన్ లోపలికి చెయ్యి వెళ్ళనప్పుడు.. గుప్పెడు బియ్యం లేదా కల్లు ఉప్పు వేసి కొద్దిగా నీటితో వేగంగా ఊపాలి. ఆ గింజల రాపిడికి లోపల ఉన్న పాచి మొత్తం వదిలిపోతుంది.. **నిమ్మరసం ప్రభావం:**ప్లాస్టిక్ వాసన వస్తున్నట్లయితే నిమ్మరసం కలిపిన నీటిని ఒక గంట పాటు ఉంచి కడిగేయండి. ఇది సహజమైన డిస్-ఇన్ఫెక్టెంట్‌గా పనిచేస్తుంది.**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**ఎండలో ఆరబెట్టండి: కడిగిన తర్వాత క్యాన్లను బోర్లి



# మృతుడు పోచయ్య కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 06:** శివ్వంపేట మండలం పోతుల బోగూడ గ్రామానికి చెందిన కొల్చేలీమె పోచయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ బీఆర్ఎస్ నాయకులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోచయ్య కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గద్దె శ్రీకాంత్,పత్రాల పెంటగౌడ్,పత్రాల ప్రశాంత్ గౌడ్,అల్లే శంకరయ్య,పత్రాల శ్రీకాంత్ గౌడ్,కుమ్మరి ఆంజనేయులు, మెట్టు బాబు,పత్రాల భాను,మల్కని నిఖిల్,బత్తుల రాము,చాకలి రావి,గద్దె పెద్ద పోచయ్య,గద్దె ప్రవీణ్,గద్దె చిన్న పోచయ్య,చాకలి లక్ష్మయ్య,గద్దె సహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిభ పూలే ట్స్ బీసీ వెల్ఫేర్ రెసిడెంటిల్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు ఇంటర్నేషనల్ ఉమెన్స్ వీక్ 1 టూ 8 మార్చ్. చట్టాల పై అవగాహన సదస్సు

**- సీనియర్ సివిల్ జడ్జి జి. కవిత దేవి**



**జహీరాబాద్, మార్చ్ 06(ప్రజా జ్యోతి న్యూస్):** విద్యార్థులకు ముఖ్యమైన అంశాల పై అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, పెద్దలను గౌరవించాలని, చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురైతే వాటిని అధిగ మించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. తోటి బాలికల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియజేశారు. నేటి సమాజంలో విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండా లని సూచించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్, బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహ నిర్మూలన చట్టం, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. మీ చుట్టు బాల్య వివాహా బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే పాఠశాల ప్రిన్సిపాల్ కు నేరుగా గాని,1098 కి ఫోన్ ద్వారా గాని తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయం ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ. అనూష అడ్వకేట్, ఎస్ఐ ఝురాసంగం క్రాంతి కుమార్, రజని అడ్వకేట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గోమారం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**- రూ.30 లక్షల నిధులతో పనులు ప్రారంభం**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 06:** శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సంపూర్ణ సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు స్థానిక సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు,ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గోమారం గ్రామంలోని 1వ వార్డుతో పాటు ఇతర వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ సహకారం అందించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.30 లక్షల నిధులు మంజూరు కావడంలో ఆవుల రాజిరెడ్డి కీలక పాత్ర పోషించినట్లు గ్రామ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోమారం గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మండల సీనియర్ నాయకులు వెంకట్రాంరెడ్డి,నవీన్ గుప్తా,శ్రీనివాస్ రెడ్డి, మాణిక్యరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్,సీతారాంరెడ్డి,సుదీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించిన

**చైర్ పర్సన్ ముని పల్లి అంజమ్మ సత్యనారాయణ**




**సదాశివపేట మార్చి 6 ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక. 99 రోజుల కార్యక్రమాన్ని స్థానిక పురపాలక సంఘం కార్యాలయం నుండి చైర్ పర్సన్ మునిపల్లిఅంజమ్మ సత్యనారాయణ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అందరూ స్వాగతించలని పట్టణంలోని అన్ని వార్డులలో పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని. పరిసరాల సుభ్రతే సంపూర్ణ ఆరోగ్యమని. పట్టణ అభివృద్ధి కోసం అందరి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ. వైస్ చైర్మన్ రేణుక చిరు. కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు

**-సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**ప్రజాజ్యోతిన్యూస్సంగారెడ్డిస్టాఫ్ రిపోర్టర్:** ఎన్నికల వరకే రాజకీయాలు.. ఎన్నికల తర్వాత అభివృద్ధి కోసం అందరూ కలసి పని చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కంది మండలం చిమ్నాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి పంచాయతీ వ్యవస్థ ఎంతో కీలకమని అన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయ విభేదాలను పక్కన పెట్టి గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు మనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, వారి ఆశలు నెరవేర్చడం మన బాధ్యత అని పేర్కొన్నారు. నూతన పంచాయతీ భవనం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో స్కూల్ భవన నిర్మాణానికి కూడా పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కలసికట్టుగా పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మం.పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచేందర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు, ఉప సర్పంచ్ మోతిలాల్, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, సుధీర్ రెడ్డి, సాయిగౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళల బలోపేతానికి సమైక్య భవనాలు

**– ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**





**కొల్చారం (ప్రజాజ్యోతి ), మార్చి 6 :** మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి గ్రామంలో మహిళా సమైక్య భవనాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యేవాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సంగాయిపేట, పైతర,యనగండ్ల గ్రామాలలో పర్యటించి మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి కొరకు తక్కువ వడ్డీకి డ్వాక్రా రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. డ్వాక్రా మహిళలు ప్రతినెల సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి గ్రామంలో 10 లక్షల రూపాయలతో మహిళా సమైక్య భవనాల నిర్మాణం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజ రెడ్డి, సర్పంచులు పుర్రె కాంతమ్మ ఊశయ్య, కోరబోయిన లక్ష్మి పెంటయ్య, ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, మండలయువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి,ముత్యం గారి సంతోష్ కుమార్, వెంకట్రాంరెడ్డి, అరిగే రమేష్ కుమార్, భాను ప్రకాష్ రెడ్డి,సురేష్ గౌడ్, ధనరాజ్, వివిధ గ్రామాల నాయకులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవాబ్‌పేటలో ఘనంగా ముగిసిన 39వ ఉర్సు ఉత్సవాలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 06:** శివ్వంపేట మండలం నవాబ్‌పేట గ్రామంలో నిర్వహించిన 39వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆశ్రమ నిర్వాహకులు లతీఫ్ షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా సిద్దిపేట పీఠాధిపతి హకీమ్ షరీఫ్ చిష్తీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన ఆశీర్వాదం పొందేందుకు గ్రామానికి చెందిన భక్తులతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అలాగే మెదక్ జిల్లా, హైదరాబాద్, రంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువుగారి ఆశీర్వాదం పొందుతూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులందరిపై గురువుగారి ఆశీర్వాదం



ఎల్లవేళలా ఉండాలని ఆశ్రమ నిర్వాహకులు లతీఫ్ షరీఫ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవాబ్‌పేట గ్రామ సర్పంచ్ ఏనుగు అశోక్ రెడ్డి, కొత్తపేట గ్రామ సర్పంచ్ లింగరబోయిన రాములు, బిజిలీపూర్ సర్పంచ్ కుక్కల పెంటమ్మ, గంగయ్యపల్లి సర్పంచ్ రావెల్లి సాయిలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ భాగంగా వృక్షాల సంరక్షణకు ప్రాధాన్యత

**కల్హేర్. 6.మార్చి. ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి నిజాంపేట జాతీయ రహదారి వరకు జరుగుతున్న జాతీయ రహదారి భాగంగా 161 విస్తరణ పనుల్లో అధికారులు పర్యావరణ చెట్లను నాటండి పచ్చదనం పెంచండి ప్రకృతిని కాపాడండి అనే స్పృహ చాటుకుంటున్నారు. రోడ్డు వైడింగ్ అంచున ఉన్న పురాతన వేప, మర్రి వృక్షాలను తొలగించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. మట్టి తవ్వినప్పుడు బయటపడిన చెట్ల వేర్లు ఎండిపోకుండా వాటికి గోనె సంచులు చుట్టి, నిత్యం నీళ్ల పోస్తూ సంరక్షిస్తున్నారు. రోడ్డు అభివృద్ధి చేస్తూనే వృక్షాలను కాపాడుతుండటంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతిని కాపాడడమే ముఖ్య ముఖ్య ఉద్దేశం ప్రతి ఊర్లో ప్రతి గ్రామంలో ప్రతి ఊరువాడా రోడ్డుకు ఇరువైపులా ఖచ్చితంగా అశోకుడు. ఆనాటి రాజులు పాటించిన సూత్రాలను పాటిస్తూ ఖచ్చితాన్ని అనుకరిస్తూ చల్లని నీడని ఇవ్వడానికి చెట్లను పెంచాలని వాటి



ద్వారా కాలుష్య నివారణ మంచి ఆక్సిజన్ లభించడం జరుగుతుందని వర్షాలు పడడానికి దోహద చేస్తా అని నీటి యుగంలో తరిగిపోతున్న చెట్లను పెంచడం వలన ముందు తరానికి మంచి అందించగలమని రోడ్డు విస్తరణ అధికారులు తెలిపారు.

# పట్టణ బిఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**మైనార్టీ నాయకుడు అక్బర్ హుస్సేన్**

**సదాశివపేట మార్చి 6 ప్రజాజ్యోతి:** పట్టణంలోని ముస్లిం సోదరులందరికీ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం పిట్లలకేరిలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు మైనార్టీ నాయకుడు మాజీ కౌన్సిల్ సభ్యులు అక్బర్ హుస్సేన్ శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ రంజాన్ పురస్కరించుకొని ఆది వారం స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఇఫ్తార్ విందు ఏర్పాటుచేయడం జరుగుతుందని. పట్టణంలోని ముస్లిం సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పిల్లి గుండ్ల వీరేశం.



మున్సిపల్ కౌన్సిలర్ నసీరుద్దీన్. కలిమి పటేల్. మైనార్టీ అధ్యక్షుడు కామెల్ . లతీఫ. జలీల్. ఖాజా. వాహబ్. యాదుల్. మోబిన్. మోయుద్దీన్. జబ్బార్ తదితరులు.

# దళారులను నమ్మి భూములు కొని పోసపోవద్దు కంగ్టి సి ఐ వెంకట్ రెడ్డి


**నారాయణఖేడ్ మర్చ్ 6( ప్రజా జ్యోతి) :** సంగారెడ్డి ఖేడ్ ప్రాశీతంలో కంగ్టి, సిర్గాపూర్ పరిధి లో భూములు కొంటున్నరు గుడ్డిగ నమ్మి భూములు తీసుకొని మోసపోవద్దని కంగ్టి సి ఐ వెంకట్ రెడ్డి హెచ్చరికజాచేశారు. కొంత మంది దళారులు కుమ్మక్కై రైతుల యొక్క పాసుబుక్ పైన ఉన్న ఫోటో ను మార్ఫింగ్ చేసి అగ్రిమెంట్ చేసుకుని మోసం చేస్తున్నారని,,ఎక్కడో దూరంగా ఉన్న అసలు భూమికి బదులు రోడ్ పక్కన ఉన్నది చూపించి రిజిస్ట్రేషన్ చేసి మోసం చేస్తున్నారన్నారు. కొంత మంది దళారులు అన్ని తానై



తక్కువ రేట్ కు వస్తుంది అని చూపించి మొదట 25% అమౌంటు తీసుకొని అగ్రిమెంట్ చేసుకుని తీరా రిజిస్ట్రేషన్ సమయానికి కనిపించకుండా పోయి మోసం చేస్తున్నారన్నారు..కాబట్టి కొనేవారు ముందు భూమి గురించి గ్రామ, మండల, డివిజన్ ప్రజా ప్రతినిధుల ద్వారా గానీ , అధికారుల ద్వారా గానీ , రెవెన్యూ రికార్డ్స్ పరిశీలించి ప్రస్తుత మార్కెట్ రేట్ తెలుసుకొని కొనాలని హెచ్చరిస్తున్నరు.

# మొదలైన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' పనులు

**అందోలు, మార్చి06, (ప్రజా జ్యోతి):** అందోల్ మండల పరిధిలోని





గ్రామపంచాయతీల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించాల్సిన పనులు శుక్రవారం మొదలయ్యాయి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించాల్సిన పనులకు సంబంధించిన వివరాలను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సూచించినట్లు, అందుకు అనుగుణంగా ఆయా గ్రామపంచాయతీలలో పనులు మొదలయ్యాయాలని ఎంపీడీవో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కు అనుగుణంగా లక్ష్యాలను సాధించే దిశగా 99 రోజుల పాటు పనులు నిర్విరామంగా కొనసాగాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోజువారిగా ఆయా పంచాయితీల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాల గురించి పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు దిశా నిర్దేశం చేయడంతో పాటు తగు సూచనలు చేసినట్లు తెలిపారు.

# మున్సిపాలిటీకి నూతన బొబ్కాట్ మిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**మెదక్‌టౌన్(ప్రజాజ్యోతి), మార్చి 6:** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం మెదక్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడే నూతన బొబ్కాట్ మిషన్‌ను. 15వ ఫైనాన్స్ ట్రెడ్ గ్రాంట్ నిధుల నుంచి రూ.



31.60 లక్షల వ్యయంతోమున్సిపాలిటీ కొనుగోలు చేసింది.కాగా శుక్రవారం మిషన్‌ను శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. ఈ బొబ్కాట్ మిషన్ ద్వారా పట్టణంలో పారిశుద్ధ్య పనులు మరింత వేగవంతంగా నిర్వహించ డంతో పాటు చెత్త తొలగింపు, మట్టి తరలింపు వంటి పనులు సులభంగా చేపట్టే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ శ్రీమతి కానుగు రాధిక భూపతి రాజు , వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో పరిసరాల పరిశుభ్రత

**-యాక్షన్ ప్లాన్ అమలుకు చర్యలు**

**-సర్పంచ్ దేవన్న గారి శేఖర్**

**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 6 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండల కేంద్రం కొల్చారం గ్రామంలో శుక్రవారం నుండి ప్రజా పాలన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత,మంచి నీటి సౌకర్యం,దోమల నివారణ, వీధి దీపాల గురించి ప్రత్యేక శ్రద్ధ ,మురుగునీటి నివారణ గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామంలోని వార్డులన్ని తిరిగి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం కార్యదర్శి పోచయ్య, గ్రామ ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి గోపి ,వార్డు సభ్యులు వనమాల శ్రీధర్ , వై కృష్ణ అంజనిపుత్ర ,నేరెళ్ల సత్యనారాయణ ,చింతలలక్ష్మి కృష్ణ , శాతెల్లి శేకులు, గడ్డం హేమలత యాదగిరి, చింతల బాలమణి, కొల్చారం గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**కల్హే ర్ /నారాయణఖేడ్, మార్చి 6: ప్రజా జ్యోతి:** ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మైనోద్దీన్ ఖురేషి ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు రంజాన్ మాసం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉపవాసం ద్వారా మనుషుల్లో సహనం, దానం, సోదరభావం పెరుగుతాయని తెలిపారు. సమాజంలో శాంతి నెలకొనాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాహెర్ అలీ, సుబూర్, షారుఖ్ ఖాన్, మజీద్, ముంతాజ్, మెయిన్ ఖురేషి, గౌస్ చిస్తీ, సయ్యద్ యునుస్, నుమాన్, అజీమ్, సుల్తాన్ సెట్, హాశం, చోటు మియా, ఖాజా



మియా, మజీద్, బాసీత్, ఖలీల్ మదీనా, షాదుల్ చిస్తీ, అహ్మద్, ఇలియాస్, మొహీత్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పాస్‌బుక్ ఫోటో మార్ఫింగ్ చేసి భూముల అమ్మకాలు జాగ్రత్త

**- సీ.ఐ.వెంకట్ రెడ్డి**



**కల్హే ర్ , 6.మార్చిట.ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్. నిజాంపేట్. సిర్గాపూర్. కంగ్టి. నాగల్గిద్దా. పరిసరాల మండలం లలో పలు అక్రమంగా అగ్రిమెంట్‌ల పేరుతో మోసాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసపోకూడదని కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ, నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి, సిర్గాపూర్ మండల పరిధిలో భూములు కొనుగోలు చేసే వారు జాగ్రత్తలు వహించాలని సూచించారు.కొంతమంది దళారులు కుమ్మక్కై రైతుల పాస్‌బుక్‌లపై ఉన్న ఫోటోలను మార్ఫింగ్ చేసి అగ్రిమెంట్‌లు చేసుకొని ప్రజలను మోసం చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. అలాగే ఎక్కడో దూరంలో ఉన్న అసలు భూమికి బదులుగా రోడ్డుపక్కన ఉన్న భూమిని చూపించి రిజిస్ట్రేషన్ చేసి మోసం చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు.మరికొందరు దళారులు తక్కువ ధరకు భూమి లభిస్తుందని చెప్పి మొదట 25 శాతం డబ్బు తీసుకొని అగ్రిమెంట్ చేసుకుని, రిజిస్ట్రేషన్ సమయానికి కనిపించకుండా పోయి కొనుగోలుదారులను మోసం చేస్తున్నట్లు తెలిసిందన్నారు. కాబట్టి భూములు కొనుగోలు చేసే వారు ముందుగా ఆ భూమి వివరాలను గ్రామ, మండల, డివిజన్ ప్రజాప్రతినిధులు లేదా సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. అలాగే రెవెన్యూ రికార్డులను పరిశీలించి, ప్రస్తుత మార్కెట్ ధరను తెలుసుకుని జాగ్రత్తగా భూములు కొనుగోలు చేయాలని హెచ్చరించారు.

# ప్రపంచానికి మూల సూత్రధారులైన మహిళల ఆరోగ్యం ముఖ్యం

**ఎం. పి. జహీరాబాద్ సురేష్ కుమార్ శెట్కార్**



**కల్హే ర్. 6.మార్చి. ప్రజా జ్యోతి:** మహిళల ఆరోగ్యానికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ఎంతో మేలు: ఎంపీ సురేష్‌స్వయం సహాయక సంఘాల మహిళలకు 'డిజిటల్ హెల్త్ ప్రొఫైల్' కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ అన్నారు. మెదక్లో జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, రైతులకు సకాలంలో బీమా అందేలా చూడాలని అధికారులను కోరారు. అలాగే సింగూరు మరమ్మతుల దృష్ట్యా వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కార్ తెలిపారు.

# అల్లాదుర్గ్‌బిమండలబికేంద్రంలోబిఎస్ఎస్ఎఫ్‌బిసైన్స్‌బిక్యాలెండర్‌బిఆవిష్కరణ



**అల్లాదుర్గం మార్చి 06 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గ్..... మండల కేంద్రమైన అల్లాదుర్గంలో శుక్రవారం సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ **సైన్స్ క్యాలెండర్** ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి **ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు బాన్సువాద వేదాంత్ మౌర్య** పాల్గొని మాట్లాడుతూ 22 ఏళ్ల చరిత్ర కలిగిన ఎస్ ఎస్ ఎఫ్ సంఘం విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించమని ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తులో శ్రీ మూఢనమ్మకాల ప్రభావం లేకుండా అవగాహన కల్పిస్తుంది అన్నారు . కౌమార దశలోనే శాస్త్రీయ అవగాహన కల్పించడంతో పాటు ఎన్నో సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ చేస్తూ సైన్స్ యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేక స్థాయిలో తీసుకెళ్లడం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ,ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని అసమానతలు లేని రాజ్యామే లక్ష్యంగా పనిచేస్తామని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా మూఢనమ్మకాల నిర్మూల చట్టం తీసుకరావాలని అందుకు మా వంతు కృషి సహకారం ఉంటుందని తెలియజేశారు.**నర్సింగ్ వెల్ఫేర్ అసోసేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క సూర్య కుమార్** మాట్లాడుతూ సైన్స్ లేనిదే ప్రపంచ మనుగడ లేదని అలాంటి సైన్స్ లేకుండా మనిషి బ్రతకలేదని ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకొని మెదులుకోవడం మంచిదని సైన్స్ ప్రచారంలో ఆచరణలో సైంటిపిక్ స్టూడెంట్ ఫెడరేటిన్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు మోహన్ రాథోడ్, మైనార్టీ నాయకులు లతీఫ్, గ్రామ ఉప సర్పంచ్ కళాయి పాండు,బేతయ్య,ఈర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**ఎస్సై శంకర్**




**అల్లాదుర్గం మార్చి 06 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. మద్యం సేవించి వాహనాలు నడపరాదని దీనివల్ల ఎన్నో అనర్థాలు జరిగే ఆస్కారం ఉందని ఎస్ఐ శంకర్ తెలిపారు. వాహనాల తనిఖీలో భాగంగా శు క్రవారం 161 జాతీయ రహదారిపై నెంబర్ ప్లేట్లు లేని 8 వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా తాగి వాహనాలు నడిపిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ చాలానా విధించారు. సందర్భంగా మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని, తాగి వాహనాలు నడప రాదని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం



**అల్లాదుర్గం మార్చి 06 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన, ప్రణాళిక ప్రత్యేక శిబిరంలో భాగంగా అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వైద్యాధికారి డాక్టర్ అనిల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రణాళిక లో భాగంగా అన్ని రకాల వైద్య సేవలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరంలో వారి ఆరోగ్య సమస్యలు డాక్టర్లచే సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓపి 153 మంది రోగులకు వైద్యం నిర్వహించి 20 మందిని ఆయా ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సౌమ్య సురేష్ గౌడ్, కార్యదర్శి కార్యదర్శి ప్రభాకర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవ్య, డాక్టర్ అశ్విని, సి హెచ్ ఓ డాక్టర్ సుదర్శన్, షరీఫుద్దీన్, స్వర్ణలత, అనూష్, రాఘవేందర్ రెడ్డి, వసుధ భరద్వాజ్, తిరుమలేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విబి రామ్ జీ పనులను పర్యవేక్షించిన ఎంపీడిఓ దీపిక

**బయ్యారం, మార్చి 6. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని నారాయణపురం గ్రామపంచాయతీలో విబి రామ్ జీ పనులను మండల ఎంపీడీవో దీపిక పరిశీలించారు. మొక్కల నర్సరీ,ప్లాంటేషన్ పనులను పరిశీలించి విబి రామ్ జీ ఏపిఓ నరేష్ కు పలు సూచనలు చేశారు.పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గ్రామస్తులకు పనుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు.పంచాయతీ కార్యదర్శి రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి మెదక్ జిల్లాను అభివృద్ధిలో

# అగ్రగామిగా నిలపాలి..

**- జిల్లాల అభివృద్ధికి సమిష్టి గా కృషి చేయాలి - అధికారులంతా ప్రజలతో మమేకం కావాలి**

**- ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలి - 99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలి**

**రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ కర్మాగారాలు గనులు, భూగర్భ మంత్రి వర్యులు జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ) మార్చి 06 :**
జిల్లా అభివృద్ధి సమిష్టి గా కృషి చేయాలి. అధికారులంతా ప్రజలతో మమేకం కావాలని జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు.99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పై ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో ఉమ్మడి మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉండేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో కలిసి పనిచేసి నప్పుడే సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉందని సీఎం భావించి ఈ కార్యక్రమంను తీసుకొచ్చారు దీన్ని అమలుచ్చేసే భాధ్యత అధికారులదే అన్నారు. వేసవికాలంలో త్రాగునీరు సమస్యరాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమైన ప్రాంతాలలో బోర్ల రిపేర్లు, ప్రత్యామ్నాయ తాగునీరు సరఫరాకు ప్రతిపదనలు పంపాలన్నారు. అసెంబ్లీలో చర్చించి త్రాగునీరు సమస్య రాకుండా కావలసిన తాత్కాలిక పనుల కోసం అనుమతులు తీసుకుంటాను అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా 10 థీమ్స్ లలో రూపొందించిన కార్యక్రమాలను ఆయా శాఖల ద్వారా పకడ్బందీగా నిర్వహించాలని వాటితో పాటు 99 రోజుల ప్రణాళికను అన్ని శాఖలచే నిర్వహించాలని సూచించారు. నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫెడ్ వారు నిర్మించినఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాన న్నారు.రెసిడెంటిల్ స్కూల్లలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకునేలా వారిని మానిటర్ చెయ్యాలన్నారు. గుమ్మడిదలలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సోలార్ విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించే సూర్య ఘర్ యోజన పథకం పై రివ్యూ చెయ్యాలన్నారు. ఏటిసిలు త్వరగా నిర్మాణం అయ్యేలా టిజీఐఐసి చర్యలు తీసుకోవలని సూచించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 6 గ్యారంటీలు ప్రజలకు పూర్తిగా అందేలా చూడాలని, నిర్మాణంలో ఉన్నఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించాలని అన్నారు. మన దేశ అవసరాలకు మించి వరి పంట దేశంలో పండుతుందని రైతులు లబ్ధి పొందేలా 30% పంట మార్పిడి చేయించాలన్నారు. అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. విద్యా, వైద్యం చాలా ముఖ్యమని పేద ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్య సేవలాందించాలన్నారు. రేషన్ కార్డ్స్, డిజిటల్ హెల్త్ కార్డ్స్ అర్హత ఉన్న పేదలందరికీ అందేలా చూడాలన్నారు.ముందుగా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన మంత్రి కి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, సిద్దిపేట జిల్లా కలెక్టర్, హైమావతి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన మంత్రి కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు, ,మెదక్ అదనపు కలెక్టర్లు నగేష్ ,మాధురి ,అబ్దుల్ హమీద్ ,మెదక్ మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.





మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.దుబ్బాకలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలని, కొత్త మండలాల ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షా 25 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు.రవాణా శాఖ డ్రైవింగ్ లైషన్స్ ఇచ్చేటప్పుడు రోడ్డు భద్రత నియమాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. వివిధ నిర్మాణాలు, రహదారులు, పరిశ్రమలలో కాలుష్యాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల నుండి డీజిల్ ను తీసేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థకు సిద్దిపేట పట్టణంలో అర ఎకరం స్థలం కేటాయించాలని, నార్మట్టలో నిర్మించిన ఆయిల్ ఫెడ్ సూచించారు.



ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంపై గ్రామ స్థాయిలో ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధవహించాలని, మహిళలకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలని,వైద్య పోస్టులు భర్తీ చేయాల ని,డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మ త్తు చేయాలన్నారు.



ఎంఎల్సి చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ లు ఏర్పాటు చేయాలి. వాహనాలు అధికంగా నడిచే ప్రాంతాల్లో అండర్ పాస్ నిర్మించాలని, అపోజిట్ లో వాహ నాలు వెళ్లకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకువాలని, ఆయిల్ ఫామ్అధికంగా సాగు చేసు కు నేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఒపీ ఫీజులు వసూలు చేయకుండా చూడాలన్నారు.




నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలన్నారు. పాల ఉత్పత్తులు పెంచాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కు డ్యూప్యుటేషన్లు ఇవ్వోద్ద న్నారు.



శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పనులు ప్రారంభించాలన్నారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.



టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. బసవేశ్వర ప్రాజెక్ట్ పనులు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలన్నారు . భూములు కోల్పోయిన వారిని ఆదుకోవాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని,ఆయిల్ ఫామ్ పంటలను అభివృద్ధి చేయాలన్నారు.



మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 2 నియోజకవర్గా లకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారు లను సమన్వయం చేసుకోవ డం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.



సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ.. అధికారులతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిశీలించేందుకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్దంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.



సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ.. “99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేస్తామన్నారు.